# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-6 తేది. 29-04-2015

నిజాం షుగర్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫ్యాక్టరీని నడిపించాలని, తమ వద్ద చెరుకు తీసుకున్నాయాజమాన్యం డబ్బులు చెల్లించడం లేదని ఇటీవల రైతులు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు విన్నవించారు. దీంతో స్పందించిన ముఖ్యమంత్రి వాస్తవ పరిస్థితిపై నివేదిక తెప్పించుకున్నారు. రైతుల నుంచి చెరుకు సేకరించినప్పటికి, వారికి డబ్బులు ఇవ్వడం లేదని, ఫ్యాక్టరీని నడిపే ఉద్దేశ్యంలో యాజమాన్యం లేదని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. దీంతో రైతులను ఆదుకునేందుకు, కార్మికులను కాపాడుకునేందుకు ప్రభుత్వమే ఫ్యాక్టరీని నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయించారు. విధి విధానాలు రూపొందించాల్సిందిగా కార్యదర్శుల కమిటీని ఆదేశించారు. రైతుల బకాయిలను ప్రభుత్వమే చెల్లించి, ఫ్యాక్టరీని నడిపించనున్నట్లు సిఎం వెల్లడించారు.

---

సిపిఆర్ఒ టు సిఎం